भा. कृ. अनु. प.- केंद्रीय कपास अनुसंधान संस्थान, नागपुर

ICAR-Central Institute for Cotton Research, Nagpur

An ISO 9001:2015 Certified Organisation

# పత్తి సాగు-ఇరవై ఏడవ  సలహా, 10th డిసెంబర్ 2024 నుండి 16thడిసెంబర్ 2024 వరకు

| ఆంధ్ర ప్రదేశ్ | | గతవారంలో అసలై నవర్షపాతం (mm) | | | | | వచ్చే వారంలో వర్షపాతంఅంచనా (mm) | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | డిసెంబర్ | | | | | డిసెంబర్ | | | | |
| | | 06 | 07 | 08 | 09 | 10 | 12 | 13 | 14 | 15 | 16 |
|  | గుంటూరు | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0.5 | 0 | 0 | 0 |
| | ప్రకాశం | 40.7 | 0 | 0 | 0 | 0 | 0.4 | 0 | 0 | 4.0 | 0 |
| వర్షపాతంమొత్తంమరియురంగు | | 0.1 to 2.4 mm | | 2.5 to 15.5 mm | | 15.6 to 64.4 mm | | 64.5 to 115.5 mm | | 115.6 to 204.4 | |
| వర్షపాతవర్గం | | చాలాతక్కువవర్షపాతం | | తేలికపాటివర్షపాతం | | మోస్తరువర్షపాతం | | భారీవర్షపాతం | | అతి భారీవర్షపాతం | |

**పంటపరిస్థితి:**

గుంటూరుప్రాంతంలోపంట 145 రోజులు కాయ దశలో ఉంది. పెను బంక ఉద్ధృతి ఆర్థిక నష్ట పరిమితి స్థాయికి మించి గమనించడం జరిగింది గులాబీ రంగు పురుగు ఆర్థిక నష్ట పరిమితి స్థాయికి మించి ఉండటం గమనించడం జరిగింది.

నంద్యాల ప్రాంతం లో పంట తీసివేయడం జరిగింది

## సలహా:

గుంటూరు ప్రాంతం రైతులు 1-2% పొటాషియంనైట్రేట్ లేక 1-2% యూరియా + 1% మరియు మ్యురేట్ అఫ్ పోటాష్ లేక 2% డి.ఏ.పీ పిచికారీ చేసుకోవాలి.మొక్కలలలోసూక్ష్మదాతులోపాలుగుర్తించినట్లుఐతే 1% $MgSO_4$ (10g) మరియు బోరాన్ @ 1-1.5 g లీటర్నీటికికలిపిపిచికారీచేసుకోవాలి. రసం పీల్చే పురుగుల ఉధృతి ఆర్థిక నష్ట పరిమితి స్థాయాకు మించి ఉంటె, ఫ్లోనిక్అమీడ్ 50WG @ 80g లేదా డీనోటిఫురాన్ 20SG @ 60g లేదా ఇమిడాక్లోప్రిడ్ 17 .8 SL @ 60ml లేదా టోల్ఫెన్పిరాడ 15EC @ 400ml లేదా ఫెంపీరాక్సిమిటే 5 EC  @ 300 ml ఎకరాకు పిచికారీ చేసుకోవాలి. గులాబీ రంగు పురుగు ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటినట్లు అయితే (8 రెక్కల పురుగులు మూడు రోజులు లేక 10 % కయ నష్టం) పురుగు మందులు సైప్రమ్యత్రిన్ 10% EC @ 250 ml  లేదా సైప్రమ్యత్రిన్ 25% EC @ 100ml లేదా లాంబ్డా సైహలోత్రిన్ 5% EC @ 200ml లేదా డెల్టామేత్రిన్ 2.8% EC @ 200 ml లేదా ఫెంప్రోపత్రిన్ 10% EC @ 350ml  లేదా ఫేంవేల్రాటే 20% EC లేదా ఆల్ఫా సైప్రమ్యత్రిన్ 10% EC @ 120 ml ఎకరాకు పిచికారీ చేయాలి. పిచికారీ చేసిన 15 రోజులకు ఇంకో పురుగు మందు పిచికారీ చేసుకోవాలి. పొగాకు లద్దె పురుగు నియంత్రినించడానికి స్పైనోటోరం 11 .7 %SC @ 170ml /ఏ లేదా క్లోరన్ ట్రినిలిపారోలే 18 .5 % సీస్ లేదా ఎమమేకటిం బెంజోయిటే 5 %SG @ 100 గ్రా/ఏ పిచికారీ చేసుకోవాలి. ముందుజాగ్రత్తగా ఆకును ఆశించే తెగుళ్ల నివారణకు ప్రొపికానోజాలే 25 EC  @ 1 ml  లేదా పీరాక్లోస్ట్రోబిన్ 5 %+ మేటీరం 55 % WG  @ 2g లేదా అజోక్సీస్ట్రోబిన్ 18 .2 % + డిఫెంకోనోజోలె 11 .4 % SC @ 1ml  లేదా ఫ్లూక్సఫీరోపాడ్ 167g + పీరాక్లోస్ట్రోబిన్ 333g  @ 0 .6 ml లేక  కార్బెండజిమ్ + మాంకోజెబ్ 2.5g లీటర్ నీటికి కలిపి చేసుకోవాలి.

నంద్యాల ప్రాంత రైతులు ప్రత్తి తీత ఆయన వెంటనే తెగులు సోకినా కాయలు, గుడ్డి కాయలు మరియు పంట మొల్లను నాశనం చేయాలి, ఇలా చేయడం వలన తరవాత వేసే పంట లో పురుగులు తెగుళ్లు రాకుండా నివారించుకోవచ్చు. పంట పూర్తి అయ్యాక ప్రత్తి మొల్లను శ్రెడ్డేరు ద్వారా అక్కడే కలియ దున్నాలి.